క్లుప్తంగా

రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యం



కైకలూరు: నియోజకవర్గంలో రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. స్థానిక వినాయక దేవాలయం నుంచి వైఎస్సార్ నగర్ వరకు రూ.కోటి జిల్లా పరిషత్ నిధులు, రూ.20 లక్షలు పంచాయతీ నిధులు వెరసి రూ.కోటీ 20 లక్షలతో నిర్మిస్తున్న రహదారి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, నాయకులు నిమ్మల సాయి, మానికొండ సత్యనారాయణ, గొల్లపల్లి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం



గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం బుధవారం ఘనంగా జరిగింది. 95 మంది ఉభయ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్ మాట్లాడుతూ లోక కల్యాణం కొరకు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వాతావరణం అనుకూలించి పాడి పంటలు మెండుగా కలగాలని ఈ హోమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



పామర్రు: గ్రామంలోని 15వ వార్డులో సీసీ రోడ్డు పనులను పలువురు నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ 15వ ఆర్థిక సంఘ నిధులతో ఈ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.12లక్షల నిధులతో నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, వార్డుమెంబరు కూసం సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, కె పెద వెంకటేశ్వరరెడ్డి, చిన వెంకటరెడ్డి, శశి రెడ్డి, మోరా వెంకటరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, ఆరుమళ్ల శివారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

మండవల్లి: మండలంలోని కొవ్వాడలంకలో రూ.24 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ బుధవారం ప్రారంభించారు. అనంతరం ప్రజా ఆశీర్వాదయాత్రలో వారు పాల్గొని మాట్లాడారు. వైఎస్ జగన్ ద్వారా మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే డీఎన్నార్‌కు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌కి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.

మళ్లీ సీఎంగా జగన్‌ను ఆశీర్వదించాలి



మండవల్లి: ప్రజలకు విశేష సేవలు అందజేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. మండలంలోని మణుగునూరులో బుధవారం 10వ రోజు ప్రజా ఆశీర్వాదయాత్రలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపారన్నారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, సర్పంచ్ మొగనాటి తులసి రత్నం పాల్గొన్నారు.

గరికపర్రులో చోరీ

తోట్లవల్లూరు: గరికపర్రులోని ఓ ఇంట్లో జరిగిన చోరీ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు ఆ గ్రామానికి చెందిన బొమ్మారెడ్డి రత్నారెడ్డి తన భార్య కనకదుర్గతో కలిసి ఈ నెల 7న హైదరాబాద్‌లోని కుమార్తె ఇంటికి వెళ్లారు. అప్పటి నుంచి అక్కడే ఉన్నారు. ఈ నెల 27న ఇంట్లో దొంగతనం జరిగిందంటూ స్థానికులు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన తరలివచ్చారు. ఇంట్లో ఉండాల్సిన 12 గ్రాముల బంగారు ఆభరణాలు, 400 గ్రాముల వెండి వస్తువులు, ఒక ఎల్‌ఈడీ టీవీ అపహరణకు గురైనట్లు గుర్తించి బుధవారం పోలీసులకు రత్నారెడ్డి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఘటనా ప్రదేశాన్ని ఎస్ఐ విశ్వనాథ్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చేతి వృత్తిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే కొడాలి నాని



హౌయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: చేతి వృత్తిదారులకు అన్ని వేళలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. బుధవారం స్థానిక ఎన్జీఓస్ హోమ్‌లో టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని తొలుత హౌయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తిదారులను ప్రోత్సహించే ఉద్దేశంతో అర్హులైన టైలర్లకు తమ ప్రభుత్వం రూ.10 వేలు సాయం అందజేస్తుందన్నారు. ఇది వారికి ఎంతగానో ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. టైలర్లు గౌరవప్రదంగా తమ వృత్తిని కొనసాగించుకోడానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టే యోచనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు పాలేటి చంటి, అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజరు, గౌరవాధ్యక్షుడు రసూల్‌బేగ్, ఉపాధ్యక్షుడు సీహెచ్ సత్యనారాయణ, కార్యదర్శి జన్ను శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.మంగరాజు పాల్గొన్నారు.

దర్జీలకు గౌరవాన్ని పెంచే విధంగా చేయూత

కైకలూరు: దర్జీల గౌరవాన్ని పెంచే విధంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి టైలర్లకు చేయూత అందిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా స్థానిక ట్రావెలర్స్ బంగ్లా వద్ద కైకలూరు ఆదర్శ టైలర్స్ అసోషియేషన్ వార్షికోత్సవం బుధవారం జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కుట్టుమెషీన్ సృష్టికర్త హౌయి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టైలర్స్ కమ్యూనిటీ హాలుకు స్థలాన్ని కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, టైలర్స్ సంఘ అధ్యక్షుడు వాడవల్లి శ్యామలరావు, ఉపాధ్యక్షుడు ఎండీ.సుల్తాన్ బాషా, సెక్రటరీ ఎండీ.జవహర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: పామర్రు టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విలియం హౌర్వే స్తూపం వద్ద టైలర్స్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ సంఘ అధ్యక్షుడు కానూళ్ల కిషోర్‌బాబు మాట్లాడుతూ మానవ సమాజంలో ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. టైలర్ వృత్తినే నమ్ముకుని ఎంతో మంది జీవిస్తున్నారన్నారు. వీరి కుటుంబం గడవక పోయినా కూడా ఇదే వృత్తిలో ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.



కైకలూరులో హౌయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

సీనియర్ టైలర్ నారయ్య, అసోసియేషన్ జిల్లా నాయకులు అర్జాపూడి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి సెంటర్‌లో టైలర్స్ డేను పురస్కరించుకున్ని స్థానికంగా దర్జీలంతా టైలర్స్ పతకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. శ్రీహరిపురంలో టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘ గౌరవ అధ్యక్షుడు మాచిరెడ్డి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు కట్టా ఏడుకొండలు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో టైలర్స్ డే సందర్భంగా స్థానిక వైఎస్సార్ బ్రిడ్జి పక్కన గుడ్లవల్లేరు టైలర్స్ యూనియన్ నిర్మించిన తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.సూర్యప్రకాశరావు, ఎస్.శంకర్, ఉపాధ్యక్షుడు సీహెచ్.లక్ష్మణరావు, సభ్యులు విన్నకోట మురళీ, వంక రమణ, ఎండీ బాజీ, షేక్ హాజీ, సాయి, శ్రీను, మోహనరావు పాల్గొన్నారు.



పామర్రులో హౌయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టైలర్స్ యూనియన్ నాయకులు

కలిదిండిలో..

కలిదిండి: కలిదిండి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. కుట్టుమెషీన్ రూపకర్త హౌయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి టైలర్లకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుని ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీటీసీలు నీలి సుమన్, చాంద్ భాషా, మసిముక్కుల వెంకటేశ్వరరావు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ నూరుద్దీన్, సభ్యులు అబ్దుల్ నయ్యుమ్, శ్రీను, మౌలా, సుబ్బారావు, వినయ్ తుల్లా, ప్రసాద్ పాల్గొన్నారు.



కలిదిండిలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టైలర్లు

ప్రజల వద్దకే పాలన జగన్‌కే సాధ్యం

ఎమ్మెల్యే కొడాలి నాని



గ్రామ సచివాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని



ఆర్బీకేను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్ హారిక

గుడ్లవల్లేరు: ప్రజల వద్దకు పాలన అందించాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. పురిటిపాడులో గ్రామ సచివాలయం, ఆర్బీకేతో పాటు విన్నకోటలో ఆర్బీకే నూతన భవనాలను ఆయనతో పాటు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు, రాజకీయాలకతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాల్ని అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సొంతమన్నారు. ముదినేపల్లి-గుడ్లవల్లేరు, పురిటిపాడుతో పాటు డోకిపర్రు, అంగలూరు, కూచికాయలపూడి ప్రధాన రహదారులు నిర్మితమయ్యేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పురిటిపాడులో అభివృద్ధి కార్యక్రమాలకు తన సొంత స్థలాన్ని అందించిన వైఎస్సార్ సీపీ నాయకుడు బొర్రా గోపాలరావును ఆయన అభినందించారు. పేదల సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా జగనన్న సుపరిపాలన అందిస్తున్నారని జెడ్పీ చైర్మన్ హారిక అన్నారు. మహిళలకు రాజకీయ రంగంలో జగనన్న పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్, కొండలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, పార్టీ జిల్లా యువజనాధ్యక్షుడు మెరుగుమాల కాళీ, పార్టీ మండల బూత్ కమిటీల కన్వీనర్ కోటప్రోలు నాగు, ఎంపీటీసీ ముక్కు సోమేశ్వరరావు, సర్పంచ్ కాగిత నరేంద్ర, డీటీ బి.కనకదుర్గ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ. 25 లక్షలకు పెంచడం అద్భుతం



మందుల కిట్లు అందజేస్తున్న నాయకులు

గుడివాడ టౌన్: ఆరోగ్యశ్రీ పథక లిమిట్‌ను రూ. 25 లక్షలకు పెంచడం అద్భుతం అని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బీసీ బాలికల హాస్టల్ ప్రాంగణంలో 16వ వార్డు గుడ్‌మెన్ పేట -02 సచివాలయం, స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరం ప్రాంగణంలో 23వ వార్డు సత్యనారాయణపురం సచివాలయం పరిధిలోని వారికి జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్- 2 వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష మంచి ఫలితాలు ఇస్తుందని ప్రతిఒక్కరూ ఈ సేవలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకట లక్ష్మీకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు టీవీ రమణకుమార్, ఎ. కృష్ణమోహన్, రఘు, వైద్యులు కెజియా రాణి, లావణ్య, కిరణ్‌కుమార్, జీజేడీ ట్విన్సస్, చౌదరి, కృష్ణగిరీష్, గంగరాజు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

కైకలూరు: మండల సర్వసభ్య సమావేశం కైకలూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ ఎస్ ఎస్.ఉమామహేశ్వరరావు బుధవారం తెలిపారు. ఎంపీపీ అడవి వెంకట కృష్ణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం



గోడౌన్‌లో ఉన్న మెటీరియల్‌ను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ అధికారులు

గుడివాడరూరల్: పేదలందరికీ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని గృహ నిర్మాణ సంస్థ క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ అధికారులు పేర్కొన్నారు. గుడివాడ మార్కెట్‌యార్డ్‌లోని గోడౌన్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మెటీరియల్‌ను, వాటి రికార్డులను క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డీఈఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గుడివాడ అర్బన్, మండలం, గుడ్లవల్లేరు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు అందజేస్తున్న మెటీరియల్‌ను సాధారణ తనిఖీలో భాగంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశామన్నారు. తొలుత గృహ నిర్మాణ లబ్ధిదారులకు సబ్సిడీపై అందజేస్తున్న గోడౌన్‌లో ఉన్న మెటీరియల్ నిల్వలు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏఈ కృష్ణమూర్తి, డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవికాంత్, గృహ నిర్మాణశాఖ డిప్యూటీ ఇంజినీర్ రామోజీనాయక్, ఏఈ సుబ్బారావు పాల్గొన్నారు.

సత్యదేవుని ఆశీస్సులతో అభివృద్ధి చెందాలి



స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని



అన్నసమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: సత్యదేవుని ఆశీస్సులతో గుడ్లవల్లేరు ప్రాంతం అభివృద్ధి చెందాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే కొడాలికి పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు. ఆయన పేరిట స్వామివార్లకు పూజలు చేయించారు. ఆలయ మర్యాదలతో ఆయన్ను సన్మానించారు. అన్నసమారాధనకు రూ.50వేలను కొడాలి అందజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైఎస్సార్ సీపీ గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, ఆలయ చైర్మన్ గుడివాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే నెల ఒకటో తేదీన జగనన్న విద్యా దీవెన ద్వారా విద్యార్థులకు నగదు పంపిణీని బటన్ నొక్కి ప్రారంభించేందుకు పామర్రు రానున్నారని, అనంతరం నిర్వహించే బహిరంగ సభను అందరం కలిసి విజయవంతం చేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పామర్రు టౌన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుక్రవారం ఉదయం నుంచి జన సమీకరణ చేయాలన్నారు. గ్రామంలోని 20 వార్డుల నుంచి వేలాదిగా ప్రజలకు సభకు తరలివచ్చేలా చూడాలన్నారు. ఆ బాధ్యతను స్థానిక నాయకులు నిర్వహించాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత తొలిసారిగా పామర్రు వస్తున్నారని, స్వాగతం ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని కోరారు. స్థానిక బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం పక్కనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. తొలుత బందరు రోడ్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ దిగి అక్కడి నుంచి రోడ్ షోలో సభాస్థలికి చేరుకుంటారన్నారు. రహదారి వెంబడే సీఎంకు స్వాగతం పలుకుతూ నినాదాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పామర్రు సర్పంచ్ కేతావతు కస్తూరి, ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, ఆర్బీకే మండల చైర్మన్ ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు మద్దుల సుబ్రమణ్యం, కూసం సుబ్బారెడ్డి, నందిపాటి సాంబిరెడ్డి, కూసం పెద వెంకటరెడ్డి, ధనాల కృపావతి, నవుడు శ్రీలక్ష్మీ, సజ్జా సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



విద్యార్థినుల ప్రదర్శనను పరిశీలిస్తున్న అధ్యాపకులు



పెదపూడి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రదర్శనలు



చోరగుడిలో ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో హెచ్‌ఎం శ్రీనివాసరావు



గుడివాడలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో జయలక్ష్మి



మండవల్లిలో బహుమతులు అందజేస్తున్న ప్రొఫెసర్ విజయ్‌కుమార్

గుడ్లవల్లేరు: సైన్స్ దినోత్సవం, డాక్టర్ సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకుని బుధవారం అంగలూరు ప్రభుత్వ జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ(డైట్)లో ఛాత్రోపాధ్యాయులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. చంద్రయాన్-3 వర్కింగ్ మోడల్ పలువురిని ఆకర్షించింది. అధ్యాపకులు మోహినీ కుమారి, పి.వినయ్‌కుమార్ జడ్జిలుగా వ్యవహరించారు. లక్ష్మీనారాయణ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అధ్యాపకులు ఎస్.జయశ్రీ, బి.బి.ఎస్.ప్రకాశం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు జెడ్పీ హైస్కూళ్లో సైన్స్ దినోత్సవం బుధవారం నిర్వహించారు. వడాలి జెడ్పీ హైస్కూల్లో విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలను హెచ్‌ఎం వి ప్రభుదాస్, సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు, సైన్స్ ఉపాధ్యాయులు పరిశీలించి అభినందించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయురాలు డి.పుష్పవల్లిని ఉపాధ్యాయులు సత్కరించారు.

సైన్స్ అభివృద్ధితోనే సమాజం అభివృద్ధి

మండవల్లి: సైన్స్ అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, మండల అధ్యక్షుడు టి.అప్పారావు అన్నారు. స్థానిక గ్రంథాలయం వద్ద ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం సైన్స్‌డే నిర్వహించారు. గ్రంథాలయాధికారి షేక్ పర్వీన, విశ్వభారతి పబ్లిక్ స్కూల్ టీచర్ సోనీ పాల్గొన్నారు.

పెదపూడిలో..

పెదపూడి(మొవ్వ): సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొవ్వ మండలం పెదపూడి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. సైన్స్ ఉపాధ్యాయురాలు గీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సైన్స్ ఫెయిర్‌ని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాగోలు రమేష్ బాబు ప్రారంభించారు. పాఠశాల హెచ్‌ఎం కరుణాకర రెడ్డి పాల్గొన్నారు.

చోరగుడిలో..

పమిడిముక్కల: చోరగుడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. సైన్స్ ఉపాధ్యాయులు ఈశ్వరరావు, సునీత, శిరీష సహకారంతో సైన్స్ ప్రదర్శనను నిర్వహించారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక మాంటిస్సోరి హైస్కూల్లో బుధవారం జాతీయ సైన్స్ డేను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు జయలక్ష్మి సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు. మాంటిస్సోరి విద్యాసంస్థల కరస్పాండెంట్ రమాదేవి, జిల్లా అధ్యక్షుడు పీవీ శేషగిరిరావు, డైరెక్టర్ దండమూడి సీతారామస్వామి, హెచ్‌ఎం పద్మావతి పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శనలో ఉత్తమ ప్రాజెక్టులు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విద్యాలయలో......

విద్యాలయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో సైన్స్ డే ను పురస్కరించుకుని విద్యాలయ మరియు తారక రామా వాకర్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ డైరెక్టర్ బొప్పన విజయ భాస్కర్ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లి హైస్కూల్లో ఇన్‌చార్జి హెచ్‌ఎం శైలజ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవం బుధవారం నిర్వహించారు. సుధామ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రొఫెసర్ సుధాబత్తుల విజయ్‌కుమార్ మాట్లాడారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ విభాగంలో ప్రథమ, తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. సైన్స్ ఉపాధ్యాయులు జ్యోత్స్న, దుర్గమ్మ, శ్రీదేవి, కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగానమ్మ జాతర



గంగానమ్మ అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

పామర్రు: అమ్మా.. గంగానమ్మ.. మాకోర్కెలు తీర్చమ్మా.. అంటూ భక్తులు వేడుకున్నారు. పామర్రులో వేంచేసియున్న గంగానమ్మ ఆలయంలో ప్రారంభమైన జాతర కార్యక్రమం బుధవారానికి మూడో రోజుకు చేరుకుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. అమ్మవారు ఇంటింటికీ తిరిగి భక్తుల ఇచ్చిన మొక్కులను స్వీకరించారు. బాపూజీపేట, గొడపేట రామాలయం వీధి, తోట తదితర ప్రాంతాలలో అమ్మవారి ఘటం కుండలో భక్తులు నివేదనలు సమర్పించి, పోతురాజు గడకు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకట రామిరెడ్డి, సభ్యులు నందిపాటి బాలసుబ్రమణ్యేశ్వరరెడ్డి, డి.బాలవెంకటేశ్వరెడ్డి, బి.రాజేష్‌రెడ్డి, కొల్లిరాజ శేఖర్‌రెడ్డి, ఎం.అంజిరెడ్డి, భీమవరపు శ్రీనివాసరెడ్డి, ఎస్ ఓంరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నానీని కలిసిన నూతన పాలకవర్గం



ఎమ్మెల్యే కొడాలి నానీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పాలకవర్గం

గుడివాడ టౌన్: స్థానిక గౌరీశంకరపురంలోని శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థానం(చిన్న శివాలయం) నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ని కలిశారు. గతంలో ఆలయ పాలకవర్గ కమిటీగా బాధ్యతలు నిర్వహించిన వారే తిరిగి నూతన కమిటీలో కొనసాగేలా దేవదాయ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని పురస్కరించుకుని ఆలయ పాలకవర్గం అధ్యక్షుడు డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు వి.బాలకృష్ణ మూర్తి, మూడెడ్ల ఉమ, రావులకొల్లు హైమావతి, కొండపల్లి వెంకట నారాయణరెడ్డి, కంద్రకొండ వెంకటలక్ష్మి, నారం రమేష్, అర్చకులు లంకా గిరిచంద్ర ఎమ్మెల్యే కొడాలి నానీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొడాలి నానీ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన మాదిరిగానే అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయాని కోరారు. శనివారం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం జరుపుదామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రకటన

[illegible]